www.xtrapapers.com

M11/1/A1TEL/SP1/TEL/TZ0/XX

22110511

International Baccalaureate®
Baccalauréat International
Bachillerato Internacional

**TELUGU A1 – STANDARD LEVEL – PAPER 1**
**TÉLOUGOU A1 – NIVEAU MOYEN – ÉPREUVE 1**
**TELUGU A1 – NIVEL MEDIO – PRUEBA 1**

Wednesday 11 May 2011 (morning)
Mercredi 11 mai 2011 (matin)
Miércoles 11 de mayo de 2011 (mañana)

1 hour 30 minutes / 1 heure 30 minutes / 1 hora 30 minutos

---

INSTRUCTIONS TO CANDIDATES

- Do not open this examination paper until instructed to do so.
- Write a commentary on one passage only. It is not compulsory for you to respond directly to the guiding questions provided. However, you may use them if you wish.

INSTRUCTIONS DESTINÉES AUX CANDIDATS

- N'ouvrez pas cette épreuve avant d'y être autorisé(e).
- Rédigez un commentaire sur un seul des passages. Le commentaire ne doit pas nécessairement répondre aux questions d'orientation fournies. Vous pouvez toutefois les utiliser si vous le désirez.

INSTRUCCIONES PARA LOS ALUMNOS

- No abra esta prueba hasta que se lo autoricen.
- Escriba un comentario sobre un solo fragmento. No es obligatorio responder directamente a las preguntas que se ofrecen a modo de guía. Sin embargo, puede usarlas si lo desea.


© International Baccalaureate Organization 2011

www.xtrapapers.com



*క్రింది వాటిలో **ఒక** దానికే వ్యాఖ్యానం రాయండి.*

**1.**

## ప్రజల మనిషి

కంఠీరవం, బషీరు, వెంకటేశ్వర్రావు నల్లా వద్దకి వెళ్ళి స్నానాలు మొదలు పెట్టారు. వెంకటేశ్వర్రావు తన ధోతి, అంగీ తెచ్చి బషీరుకు ఇచ్చాడు.

“మన ఆచారాల, సంప్రదాయాల, కట్టుబాట్ల వెనుక ఉత్తమ మైనట్టి ఏదైనా ఆశయమో, లక్ష్యమే ఉందని మీరనుకుంటారా?” కంఠీరవా న్నుద్దేశించి వెంకటేశ్వర్రావు అన్నాడు.

“ప్రతిదానికి అట్లా వుంటుందనుకోను, కొన్నిటికి ఉన్నప్పటికి వాటి మూలసూత్రాలు అడుగున పడి, కోతి రూపులు మాత్రం నిలచిపోయాయి,” అని కంఠీరవం బషీరు వైపు వెంకటేశ్వర్రావు దృష్టిని మరల్చాడు.

“ఇతని విషయమే చూడండి, ఇతని తల్లిదండ్రులు, వారెంత బీద వారైనా సహజ ప్రేమతో పెంచి వుంటారు కదా! కాని కటిక దారిద్ర్యానికి తాళలేక ఒక గిర్దావరుకు అమ్ముకున్నారు. చెడ్డ సావాసముతో దొంగల గుంపులో చేరి, దరి, దాపు లేని అనాథజీవుడుగా అలమటిస్తున్నాడు. గర్భిణి అయింది మొదలు సంపూర్ణ విద్య అలవడు వరకు తన సంతానాన్ని ఆదర్శనీయులుగా చేయవలసిన తల్లి, కన్న కొడుకును పోషించలేక పొరుగువారికి వదిలి వేసింది. విద్య నేర్పని తల్లిదండ్రులు శత్రువులతో సమానమని మన పెద్దలు శాసించారు. ఇంత ఉన్నతాదర్శమును కర్తవ్యమును బోధించు మన సభ్యత, సంస్కృతి ఇతని తల్లిదండ్రుల్లో లోపించింది. దరిద్ర పిశాచానికి తాళలేక ఎంత ఘోరమైన పనిచేశారో చూడండి. తల్లిదండ్రులు భారము తగ్గించుకో చూచారే కాని బాధ్యతలను వదులుకొన్నట్లేగా? ఇదేమి రహస్యంగా జరగడంలేదు. నిరాఘాటంగా జరుగుతున్నాయి. ఇట్టి వెన్ని జరుగుతున్నాయో! ఎవడైనా ఆపగలుగుతున్నాడా?” అని కంఠీరవం ఒక నిట్టూర్పు విడిచాడు. “ఇక మనకు మిగిలినవి మత వైషమ్యాలు ఉచ్చ నీచ భావాలు, ధనిక దరిద్ర తారతమ్యాలు, స్వార్థంతో కూడిన భోగలాలసత్వం, అహంకారం, ఆడంబరం, వీటన్నిటి ఫలితంగా బషీరు వంటి నికృష్ట జీవులు, నేటి అరాచక సమాజము అవతరించాయి,” అని అన్నాడు.

కంఠీరవం మాటల్లోని తీవ్రతకు వెంకటేశ్వర్రావు నిర్విణ్ణుడై నిలబడి చూడసాగాడు.

కంఠీరవం స్నానం ముగించుకొని, ఒళ్ళు తుడుచుకుంటూ, బషీరును చూచాడు. బషీరు స్నానంకూడా అయిపోయింది. వెంకటేశ్వర్రావు కంచాలు, ప్లేట్లు తెచ్చి నల్లాకింద పెట్టి నీళ్ళు వదిలాడు. “నేను కూడా ఒక్కొక్కప్పుడు ఆలోచిస్తుంటాను. ఆశ్చర్యం కూడా వేస్తుంది. జరిగి పోయిన పాత కాలపు విషయాలు, విజ్ఞానము, విమర్శనా శక్తిని పరిశీలిస్తే వేలు పెట్టి వంక పెట్టడానికి వీలుకాని ఎన్నో గొప్ప గొప్ప విషయాలు తెలుస్తుంటాయి. అన్ని కలిగి వుండి కూడా మనమీ స్థితికి ఎట్లా వచ్చాం? ఇంత వరకు కని పెట్టకుండా మహా మహా మేధావులు ఏం చేస్తుండిరో అనిపిస్తుంది.” అన్నాడు.

www.xtrapapers.com



"అసలైన ప్రమాద మొకటి జరుగుతూ వచ్చింది. ప్రతివాడు ఎల్లప్పుడూ ఏదో కొత్తది కనిపెట్టాలని ప్రయత్నించడం, తన లోపాలను గ్రహించే కంటే ఎదుటి వాని బలహీనతలను బలంగా తలవడం గొప్పతనంగా చెలామణి అవుతూ వస్తుంది. అది ఆగనంతవరకు నేటి అరాచకాన్ని అపజాలమని నా దృఢ విశ్వాసం." కంఠీరవం అన్నాడు.

ఇంతలో మోహనాచార్యులు టిఫిన్ క్యారియర్ తీసికొని వచ్చాడు. అంతా ఎదురుబడి కూర్చొని భోజనం మొదలు పెట్టారు.

"నేటి దినం మన జీవితంలో మరువరాని దినం." మందహాసంతో వెంకటేశ్వర్రావు అన్నాడు. "నాకు ఎన్నాళ్ళకో దొరికిన ఈ కొత్త రకమైన ఆహారం కూడా మరువరానిదే." కంఠీరవం అనగానే అందరూ నవ్వారు.

"బషీరుగారు, సిగ్గుపడకండి. మీకు మే మేమొ కొత్త. మీ మారాజుకు మాకు ఏమీ భేదం లేదనుకోండి. మనమంతా ఒకటే." వెంకటేశ్వర్రావు బషీరును చూస్తూ అన్నాడు.

వట్టికోట ఆళ్వారు స్వామి, *ప్రజల మనిషి* (1955)

– కథాభాగంలోని విషయ ప్రాధాన్యతను రచయిత వాడిన భాష ఎలా పెంపొందింపజేసిందో చర్చించండి?
– కథాభాగంలో ప్రస్తావించిన విషయం ఎలా ఆవిష్కరించబడిందో వ్యాఖ్యానించండి?
– కథాభాగంలోని కథన పోలికలను రచయిత ఎలా ఉపయోగించాడో చర్చించండి?
– కథాభాగంలోని కథనం మీ అవగాహనకు ఎలా దోహదపడిందో వ్యాఖ్యానించండి?

www.xtrapapers.com



**2.**

## ఒక తల్లి, ఇద్దరు కొడుకులు

తగలబడుతూన్న ఇంటి కంటిలోనుంచి
తల్లి చూసింది జాలిగా
తరగని కన్నీటి జాలుగా
అరిచింది ఆ చల్లనితల్లి
ఆవేదనా నిర్ఘోషలమధ్య
ఆరని బడబాగ్ని జ్వాలగా,
ఒరేయ్ చీలిపోతున్నారా?
ఉన్నకొంప చాలలేదని కదూ!
ఒరేయ్ ఎగిరి పోతున్నారా?
ఒళ్ళంతా రెక్కలొచ్చాయని కదూ!
చల్లని తల్లి ఆశయాలు
చచ్చుగా వున్నా యనుకున్నారేమో!
వేరుపడితే కాపురాలు
వెచ్చగా వుంటాయనుకున్నారేమో!
సరేలెండిరా
అలాగే కానీయండిరా
మీరు నిజంగా బాగుపడితే
తగలబడుతున్న తల్లికి
ప్రాణం లేచొస్తుంది

డా. సి. నారాయణరెడ్డి, *సమైక్య వాణి* **(1973)**

– కవితలోని ప్రధాన వస్తువు ఆవిష్కరణలో ఉపమానం, ఉపమేయం వంటి సాహితీ ప్రక్రియలు ఎలా ప్రయోగింపబడ్డాయో చర్చించండి?

– కవితలోని నేపథ్యం మీ అవగాహనకు ఏ విధంగా దోహదపడిందో వివరించండి?

– రచయిత వాడిన భావజాలం, దాని ప్రభావంపై చర్చించండి?

– ఒక పాఠకుడి ఆలోచనలను, అనుభూతులను ఈ కవిత ఎలా స్పందింపజేస్తోందో వివరించండి?